ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్ : నాగేంద్ర పేజీలు : 4 సంపుటి : 1 - సంచిక 218 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ ఆదివారం 17- 11 - 2024 వెల–2

## తమ్ముడి పార్థివ దేహానికి సీఎం చంద్రబాబు నివాళులు

సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు, నటుడు రానా రోహిత్ తండ్రి రామ్మూర్తి నాయుడు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఇవాళ మరణించారు. తాజాగా చంద్రబాబు తన తమ్ముడి రామ్మూర్తినాయుడి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు బాలకృష్ణ కూడా ఉన్నారు.



## హైదరాబాదులో నటి కస్తూరి అరెస్ట్

ఇటీవల తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కస్తూరి

తమిళనాడులో కస్తూరిపై కేసులు నమోదు

ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

పరారీలో కస్తూరి

చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రత్యేక పోలీసు బృందం




## ఇది మహారాష్ట్రానా, లేక ఏపీనా..!

## షోలాపూర్‌లో పవన్‌కు బ్రహ్మరథం

నవంబరు 20న మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు

ఎన్డీయే అభ్యర్థుల తరపున పవన్ ప్రచారం

నేడు పలు ప్రాంతాల్లో సభలు, రోడ్ షోలకు హాజరు

షోలాపూర్ లో పవన్ కు అపూర్వ స్వాగతం




ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో ఇవాళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలిసిందే. ఎన్డీయే అసెంబ్లీ అభ్యర్థుల తరపున సభలు, రోడ్ షోలకు పవన్ హాజరవుతున్నారు. డెగ్లూర్, నాందేడ్ వంటి ప్రాంతాల్లో పవన్ సభలకు విశేష స్పందన లభించింది.

ముఖ్యంగా, షోలాపూర్ నగరంలో పవన్ రోడ్ షోకు మహారాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారు. షోలాపూర్ లో అడుగుపెట్టిన జనసేనానికి అపూర్వ స్వాగతం లభించడం చూస్తే... అది మహారాష్ట్రనా, లేక ఏపీనా అనిపించింది.

## రాహుల్ గాంధీ హెలికాప్టర్ లో ఈసీ సోదాలు

మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు

తనిఖీలు ముమ్మరం చేసిన ఎన్నికల సంఘం

నిన్న అమిత్ షా హెలికాప్టర్ లో సోదాలు

నేడు మహారాష్ట్రలోని అమరావతి వచ్చిన రాహుల్ గాంధీ




## తెలుగుదేశం బీసీల పార్టీ

# రేషన్ మాఫియాను అరికడుతా

-మిగతా 2 లో

ఫ్యాక్షన్ రాజకీయాలతో పోరాడి రాటుదేలాను.

సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో అవినీతి అంతు చూస్తా.

జగన్ స్వార్థంతోప్రభుత్వ వ్యవస్థలు నాశనం.

లోకేష్‌ను ముఖ్యమంత్రి చేయడమే మా అజెండా.

పాత్రికేయులకు అండగా నిలుస్తా.





విద్యార్థి ఉద్యమ నాయకుడు, శ్రీశైలం ముంపు బాధితులకు భరోసానిచ్చిన ఉద్యమకర్త, కరుడు గట్టిన ఫ్యాక్షన్ నేతలతో ఢీకొట్టి నిలిచిన బీసి నాయకుడు, రాజకీయాలలో రాజీ ఎరుగని రెబల్‌గా ముద్ర పడిన సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ తలముడిపి మహేశ్వరనాయుడుతో రిపబ్లిక్ న్యూస్ ముఖాముఖి....

ఫ్యాక్షన్ లో రాష్ట్రంలోనే పేరుగాంచిన నందికొట్కూరు ప్రాంతంలో అగ్రకులాల ఆధిపత్యాల మధ్య ముచ్చుమర్రి పంచాయతీ మజారలోని వనములపాడు అనే కుగ్రామం నుండి బోయ కులానికి చెందిన మీరు బీసీ నేతగా రాజకీయాల్లో ఎదగడంలో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు . . . .

విద్యార్థినేతగా చురుకుగా ఉన్న నాకు మా ఊరిలో ఫ్యాక్షన్ నాయకుల అరాచకాలకు అడ్డు కట్ట వేయాలంటే కేవలం రాజకీయాల ద్వారానే సాధ్యమని నమ్మాను. దీంతో రాజకీయంగా కూడా మా గ్రామంలో ఎదుగుతుండటంతో ఎన్నో ఇబ్బందులకు మా కుటుంబాన్ని గురి చేశారు. నేను రేషన్ డీలర్‌గా ఉండటంతో గ్రామంలో రేషన్ తీసుకోరాదని హుకుం జారీ చేయడంతో పేదలకు ఉచితంగా రేషన్ పంపిణీ చేశాను. పొలాలను పండించిన తర్వాత పంటను కూడా కోయకుండా అడ్డుకోవడంతో కోర్టు ఉత్తర్వుల ద్వారా పోలీసు బందోబస్తు మధ్య పంటను తరలించే విపత్కర పరిస్థితిని ఎదుర్కొన్నాము. సార్వత్రిక ఎన్నికలలో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటి చేసిన నేను నా ఓటును వేసుకోవడానికి కూడా భారీ ఎస్కార్టు పోలీసులతో మా గ్రామానికి వెళ్ళవలసి వచ్చింది. చివరికి కర్నూల్‌లో వచ్చి మా కుంటుంబం కాపురం పెట్టుకోవలసి వచ్చింది. అయిన మా కుటుంబంలో మా తండ్రి , మా సోదరులు,నా భార్య ఏనాడు భయపడలేదు.నా కుటుంబం ప్రోత్సాహంతో ప్రజా సమస్యలపై పోరాడుతూ రాజకీయాలలో ముందుకు సాగాము. ఫ్యాక్షన్ రాజకీయాలతో పోరాడి రాటుదేలాను.







# మహాత్ముడిని మనకిచ్చిన 'ఫీనిక్స్'

సరిగ్గా నూట ఇరవై సంవత్సరాల క్రితం మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ దక్షిణాఫ్రికాలోని డర్బన్ నౌకాశ్రయానికి 14 మైళ్ల దూరంలో దాదాపు 100 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ఈ భూస్వామ్యానికి పూర్వం ఆయన తన మొదటి మూడున్నర దశాబ్దాల జీవితమంతా పూర్తిగా పట్టణ ప్రదేశాలలోనే నివసించారు : పోర్‌బందర్, రాజ్‌కోట్ లాంటి చిన్న పట్టణాలలోను, డర్బన్, జోహన్నెస్‌బర్గ్ లాంటి పెద్ద పట్టణాలలోను, లండన్, బొంబాయి లాంటి మహానగరాలలోను మాత్రమే ఆయన ఉన్నారు. ఈ పట్టణ, నగర వాసాలలో గాంధీ కార్యకలాపాలు మేధో శ్రమ%-% వివేచన, విలేఖనం, (న్యాయస్థానంలో తన కక్షిదారుల తరపున) వాదనకే పరిమితమయ్యాయి. హెన్రీ పోలక్ అనే స్నేహితుడు తనకు కానుకగా ఇచ్చిన జాన్ రస్కిన్ పుస్తకం '%ఖత్‌శీ ఎష్ట్రఱం ాఘర్%' పఠనం ఆయన జీవితాన్ని ఒక మేలు మలుపు తిప్పింది. రస్కిన్ భావాల స్ఫూర్తితో, దైనందిన జీవితంలో కనీసం కొంత సమయాన్ని తన చేతులతో పనిచేసే మట్టి మనిషిగా జీవించాలని గాంధీ నిర్ణయించుకున్నారు. 'ఇండియన్ ఒపీనియన్' అనే బహుభాషా వార్తా పత్రికను కూడా ఆయన ప్రారంభించారు. దక్షిణాఫ్రికాలో స్థిరపడిన భారతీయుల ఆశలు, ఆకాంక్షలు, భయాందోళనలను వ్యక్తం చేసేందుకు ఉద్దేశించిన పత్రిక అది.

గాంధీ తాను కొనుగోలు చేసిన స్థిరాస్థికి, చేరువలోనే ఉన్న రైల్వే స్టేషన్ పేరిట ఫీనిక్స్ ఫామ్ అని పేరు పెట్టారు. ఫీనిక్స్ ఫామ్ 120వ వార్షికోత్సవం సందర్భంగా దక్షిణాఫ్రికా విదుషీమణి ఉమా ధూపేలియా %-%మెస్త్రియె ఆ సెటిల్‌మెంట్ (కొత్తగా ఏర్పడిన గ్రామం) చరిత్ర (%+ుఅఎస్త్రఱ%'%ం ాౌటతీఅఝఱ ూవస్తుఝఎం: ూాష్ట్రశీవఅఱఇ ూవశ్రీవవఎత్ 1904 శీ% 2024)ను ప్రచురించారు. ఫీనిక్స్ ఫామ్ మొదటి పదేళ్ల (దక్షిణాఫ్రికాలో గాంధీ నివసించిన చివరి పది సంవత్సరాలు) చరిత్ర గురించి విపుల కథనంతో ఆ పుస్తకం ప్రారంభమవుతుంది. ఆ తరువాత తొమ్మిది అధ్యాయాలలో, గాంధీ శాశ్వతంగా భారత్‌కు తిరిగి వచ్చిన తరువాత ఫీనిక్స్ చరిత్రను తెలియజేసే (ఎంపిక చేసిన) లేఖలను తన వివరణలు, వ్యాఖ్యలతో ఉమా ప్రతిభావంతంగా నివేదించారు. ప్రస్తుతం ఫీనిక్స్ స్థితిగతుల గురించిన భరతవాక్యంతో ఆ ఆసక్తికరమైన పుస్తకం సమాప్తమవుతుంది.

జోహన్నెస్‌బర్గ్‌లోని ఒక శాకాహార భోజనశాలలో గాంధీకి పరిచయమై, ఆ తరువాత ఆప్తమిత్రుడు అయిన ఆల్బెర్ట్ వెస్ట్ అనే ఒక ఇంగ్లీష్ జాతీయుడి గురించి ఉమ సముచిత ప్రాధాన్యంతో రాశారు. ఇండియన్ ఒపీనియన్ నిర్వహణలోను, ఫీనిక్స్ సెటిల్‌మెంట్‌ను ఒక స్వతస్సిద్ధ, సమకాలీన సామాజిక సమూహంగా రూపొందించడంలో కీలక పాత్ర వహించారు. దైనందిన కార్యకలాపాలలో ఒకటిగా గాంధీ ప్రవేశపెట్టిన సర్వ మత ప్రార్థనల గురించి వెస్ట్ ఇలా వ్యాఖ్యానించారు: 'హిందువులు, ముస్లింలు, పార్సీలు, క్రైస్తవులు భక్తిగీతాలు ఆలపించి, తమ మత గ్రంథాలలోని ఉపదేశాలను వివిధ భాషలలో చదివేవారు. ఇది సార్వజనీన సామూహిక ఆరాధనకు అద్వితీయ ఉదాహరణ. ఈ ప్రార్థనా సమావేశంలో ఏ నిర్దిష్ట మతానికి ఇతర మతాల కంటే కించిత్ ఎక్కువ ప్రాధాన్యం లభించదు. సత్యం, ప్రేమను భగవంతుని సర్వవ్యాపక గుణ విశేషాలుగా అంగీకరించడమే ఆ ఉమ్మడి ప్రార్థనలు'.

1914లో గాంధీ భారత్‌కు తిరిగి వచ్చేసిన తరువాత ఫీనిక్స్ ఆశ్రమాన్ని కొనసాగించేందుకు వెస్ట్ చాలా పాటుపడ్డారు. ఫీనిక్స్ పునరుద్ధరణకై 1917లో గాంధీ తన రెండవ కుమారుడు మణిలాల్‌ను దక్షిణాఫ్రికాకు పంపించారు. ఉమా ధూపేలియా ఇలా రాశారు: 'జీవితంలో ఒక సమున్నత లక్ష్యాన్ని కనుగొనేందుకు, దాని పరిపూర్తికి అంకితమయ్యేందుకు ఫీనిక్స్ మణిలాల్‌కు ఒక అవకాశాన్ని కల్పించింది'. 1919 డిసెంబర్‌లో మణిలాల్ తన తండ్రికి రాసిన ఒక లేఖలో ఇలా పేర్కొన్నారు: 'ఇప్పుడు భారత్‌కు రావడం ఒక సౌఖ్యదాయక విషయంగా నేను భావించడం లేదు. ఇక్కడే నేను మరింత మనశ్శాంతితో పనిచేసుకుంటూ జీవించదలుచుకున్నాను. కనుక ఇక్కడే ఉండిపోయి ఇండియన్ ఒపీనియన్‌ను నిర్వహిస్తూ అధ్యయన వ్యాపకాలలో మునిగిపోవాలని నిర్ణయించుకున్నాను. అయితే నేను భారత్‌కు రావాలని మీరు అభిలషిస్తే దాన్ని నెరవేర్చేందుకు సంసిద్ధంగా ఉన్నాను'.

ఫీనిక్స్ ఫామ్ బాధ్యతలు చేపట్టిన తరువాత దాని నిర్వహణ వ్యయాలకు తోడ్పడేందుకు గాను చెరకు, మొక్కజొన్న పంటల సాగును మణిలాల్ ప్రారంభించారు. మహారాష్ట్రలోని అకోలాకు చెందిన సుశీలా మష్రువాలాను 1927లో మణిలాల్ వివాహం చేసుకున్నారు. వారిది ఆదర్శ దాంపత్యం. ఇరువురూ ఉత్తమ జీవన సహచరులు. ఫీనిక్స్ ఫామ్ నిర్వహణలోను, ఇండియన్ ఒపీనియన్‌ను నడపడంలోను సుశీల కీలకపాత్ర వహించారు. 'సతీమణిగా, మాతృమూర్తిగా, పత్రిక ముద్రాపకురాలుగా ఆమె తన పాత్రలను ఎంతో నైపుణ్యంతో సమతుల్యపరిచారు' అని ఉమా వ్యాఖ్యానించారు. మణిలాల్%-%సుశీల మనవరాలే ఉమా ధూపేలియా. అయితే ఈ పుస్తకంలోను, వేరే రచనలలోను ఆమె వ్యాఖ్యలు, అభిప్రాయాలు కుటుంబ ప్రేమను కాకుండా వృత్తి నిబద్ధ చరిత్రకారుడి దృక్కోణాన్నే ప్రతిబింబిస్తాయి.

గాంధీ సంపాదకత్వంలో వలే, ఆయన కుమారుడి సారథ్యంలో కూడా ఇండియన్ ఒపీనియన్ దక్షిణాఫ్రికా భారతీయుల వ్యవహారాలు, భారత్‌లో ప్రధాన పరిణామాలకు సంబంధించిన వార్తలు, వ్యాఖ్యల కలగలుపుగా ఉండేది. అయితే ముద్రణా వ్యయాలు పెరిగిపోవడం, చందాదారులు తగ్గిపోవడంతో పత్రికను కొనసాగించడం తలకు మించిన భారమై పోయింది. 1938లో మణిలాల్ తన స్నేహితుడు బాబర్ చావ్డాకు ఇలా రాశారు: 'ఇండియన్ ఒపీనియన్'ను కొనసాగించేందుకుకై తలా 25 పౌండ్ల చొప్పున ఆర్థిక సహాయమందించాలని 200 మంది దక్షిణాఫ్రికా భారతీయులకు విజ్ఞప్తి చేశాను. ఈ సహాయమందకపోతే ఇండియన్ ఒపీనియన్ కొనసాగవలసిన అవసరం లేదని నేను భావించకతప్పదు. అదే జరిగితే పత్రికను మూసివేసి భారత్‌కు తిరిగి వెళ్లిపోతాను'. సెప్టెంబర్ 1942లో క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటిష్ పాలకులు దానిని అణచివేసిన తీరుతెన్నులపై ఒక ప్రత్యేక సంచికను ప్రచురించడానికి మణిలాల్ పూనుకున్నారు. పత్రిక కవర్‌పై సముచిత బొమ్మను సృజించగల చిత్రకారుడిని సూచించమని చావ్డాను ఆయన అడిగారు. బొమ్మ ఎలా ఉండాలో కూడా మణిలాల్ సూచించారు: చిత్ర నేపథ్యంలో భారతదేశ రేఖాపటం ఉండాలి. దానిలో భారతమాత శృంఖలాలలో ఉన్నట్టు చూపించాలి. కుడివైపు బ్రిటన్ రేఖాపటం ఉండాలి. దాని నుంచి ప్రజ్వరిల్లుతున్న మంటలు భారత్‌ను చుట్టు ముట్టుతున్నట్టు చూపించాలి. ఆ మంటలపై సామ్రాజ్యవాదం అని రాసి ఉండాలి. ఆకాశం నుంచి ఐదుగురు కీర్తి శేషులు అయిన దేశభక్తులు బాల్‌గంగాధర్ తిలక్, దాదా భాయి నౌరోజీ, రవీంద్రనాథ్ టాగోర్, అబ్బాస్






త్యాబ్జీ, మహదేవ్ దేశాయిలు ప్రస్తుతం కారాగారంలో ఉన్న దేశ భక్తులపై పువ్వులు జల్లుతుండడాన్ని దృశ్యమానం చేయాలి'.

1948లో దక్షిణాఫ్రికాలో నేషనల్ పార్టీ అధికారంలోకి వచ్చింది. జాతి వివక్ష విధానాన్ని మరింతగా ప్రోత్సహించింది, కఠినంగా అమలుపరిచింది. ఆగస్టు 1951లో మణిలాల్ జాతి వివక్షను తీవ్రంగా ఆక్షేపిస్తూ ప్రధానమంత్రి డి.ఎఫ్. మలాన్‌కు ఇలా రాశారు: 'మీ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి చర్యా యూరోపియనేతరులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. యూరోపియనేతరుల పట్ల మీ ప్రభుత్వ విద్వేషానికి చిహ్నాలుగా ఆ చర్యలు కనిపిస్తున్నాయి.. అపార్థిడ్ (జాతి వివక్ష) విధానం ఈ దేశ యూరోపియనేతర పౌరుల ఆర్థిక, రాజకీయ హక్కులను కాలరాచివేయడమే కాకుండా వారు భగవంతుడి సంతానంగా తమ వ్యక్తిత్వాన్ని, ఆధ్యాత్మిక అస్తిత్వాన్ని పరిపూర్ణంగా వికసింప చేసుకునే అవకాశాలను నిరాకరిస్తుంది. రాజకీయాలలోకి రాక ముందు క్రైస్తవ మతాచార్యుడుగా ఉన్న మీరు భగవంతుని బోధనల నేపథ్యంలో మీ ప్రభుత్వ విధానాలను పునః పరిశీలించి సముచిత నిర్ణయం తీసుకోవాలి'. రెండు సంవత్సరాల అనంతరం జాతి వివక్షకు వ్యతిరకంగా ఒక పౌర ప్రతిఘటన ఉద్యమంలో పాల్గొన్నందుకు అరెస్టయిన మణిలాల్ నెల రోజులకు పైగా కారాగారవాసం చేశారు.

మణిలాల్ 1956లో మరణించారు. సుశీల మరో ఐదు సంవత్సరాల పాటు ఇండియన్ ఒపీనియన్‌ను కొనసాగించి ఆగస్టు 1961లో ఆ పత్రిక ప్రచురణను శాశ్వతంగా నిలిపివేశారు. తదుపరి సంవత్సరాలలో ఆమె కుమార్తె ఎలా, అల్లుడు మేవా అత్తగారితో పాటు ఫీనిక్స్ ఫామ్‌లోనే ఉండేవారు. ఈ ఇరువురూ జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలంగా ఉండేవారు. నిత్యం పోలీసు వేధింపులకు గురవుతుండేవారు. మణిలాల్, సుశీల రాసిన లేఖలలో ఆనాడు దక్షిణాఫ్రికాలోని భారతీయుల వ్యవహారాలలో ప్రధానపాత్ర వహించిన ఉదారవాద రాజనీతిజ్ఞుడు వివిఎస్ శ్రీనివాసశాస్త్రి, ప్రభవిస్తున్న యువ కమ్యూనిస్టు డాక్టర్ యూసుఫ్ దాదూ గురించి ఆసక్తికరమైన ప్రస్తావనలు ఉన్నాయి. భార్యాభర్తలిరువురు ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించిన ఒక ప్రముఖుడు నవలా రచయిత అలన్ పేటన్. తన స్నేహితుడు మణిలాల్ మరణానంతరం ఫీనిక్స్ ఫామ్ నిర్వహణలో సుశీలకు కీలక సహాయసహకారాలను ఆయన సమకూర్చారు.1985లో ఫీనిక్స్ ఫామ్ పరిసరాలలో తీవ్ర హింసాకాండ చోటుచేసుకున్నది. పోలీసుల చేతుల్లో ఒక నల్లజాతి ఉద్యమకారుడు మరణించడమే ఆ హింసాకాండకు దారి తీసింది. దీంతో ఫీనిక్స్ సెటిల్‌మెంట్ వాసులు అక్కడి నుంచి వెళ్లిపోవడం ప్రారంభమయింది. ఫీనిక్స్‌లోని గాంధీ గృహం కిటికీలను ధ్వంసం చేశారని, ఆయన జీవితానికి సంబంధించిన ఫోటోలు అన్నిటినీ బయటకు విసిరివేసి వాటిని తొక్కివేసి పూర్తిగా రూపుమాపారని ఒక పత్రికా వార్త వెల్లడించింది. ఒకప్పుడు పాడిపంటలతో, నాగరిక విలువలను ఔదలదాల్చిన సంస్కారవంతులతో వర్ధిల్లిన ఫీనిక్స్ ఫామ్ కబ్జాదారుల పాలయింది. ఫీనిక్స్ విధ్వంసం సుశీలను సహజంగానే అమితంగా కృంగదీసింది. 1988లో ఆమె మరణించారు. ఇరవై సంవత్సరాల అనంతరం ఆమె కుమార్తె ఎలా (దక్షిణాఫ్రికా బహుళ జాతుల తొలి పార్లమెంటు సభ్యురాలు) నన్ను తన కారులో ఫీనిక్స్ ఫామ్‌కు తీసుకువెళ్లారు. గాంధీ వ్యవస్థాపించిన వంద ఎకరాలకు పైగా ఫీనిక్స్ ఫామ్ నేను సందర్శించిన నాటికి కేవలం మూడు ఎకరాల స్థిరాస్తిగా మిగిలిపోయి ఉన్నది. దక్షిణాఫ్రికాలో గాంధీ జీవితానికి సంబంధించిన ఫోటోలు, ఇతర వివరాలతో అక్కడ ఒక మ్యూజియం ఉన్నది. ఒకప్పటి వైభవాన్ని కోల్పోయినప్పటికీ ఆ మ్యూజియం ఇప్పటికీ సందర్శకులకు స్ఫూర్తిదాయకంగానే ఉన్నది.గాంధీ నెలకొల్పిన ఐదు ఆశ్రమాలలో ఫీనిక్స్ ఫామ్ మొదటిది. ఆ తరువాత దక్షిణాఫ్రికాలోనే టాల్‌స్టాయ్ ఫామ్‌బీ భారత్‌కు తిరిగివచ్చిన తరువాత అహ్మదాబాద్‌లో కొచ్రాబ్, సబర్మతిబీ మహారాష్ట్రలోని వార్ధా సమీపంలో సేవాగ్రామ్ ఆశ్రమాన్ని ఆయన వ్యవస్థాపించారు. ఫీనిక్స్ ఫామ్ మిగతా అన్ని ఆశ్రమాలకు ఒరవడి అయింది. సర్వ మతాల, సకల జాతుల, సమస్త కులాల ప్రజల పరస్పర సహజీవనానికి ఆ ఆశ్రమాలు అన్నీ ఆలవాలంగా ఉండేవి. గాంధీ ఆశ్రమాలలో, మేధోశ్రమకు సమున్నత విలువ ఇచ్చినట్టుగానే భౌతిక శ్రమకూ ప్రాముఖ్యత ఉండేది. ఫీనిక్స్ ఆశ్రమంలోనే గాంధీ తన తొలి వార్తాపత్రిక ఇండియన్ ఒపీనియన్‌ను ముద్రించేవారు. గాంధీ ఆశ్రమాలకు ఫీనిక్స్ ఎలా ఒరవడి అయిందో భారత్‌లో ఆయన సమస్త పాత్రికేయ వ్యాసంగాలకు ఇండియన్ ఒపీనియన్ అలా ఒక మార్గదర్శిగా ఉండేది. ఫీనిక్స్ ఆశ్రమం లేనిపక్షంలో మనకు మహాత్ముడు ఉండేవారే కాదు. ఉమా ధూపేలియా తన పుస్తకంలో ఫీనిక్స్ సెటిల్‌మెంట్ సమున్నత చరిత్రకు మళ్లీ ఒక స్ఫూర్తిదాయక సజీవత్వం కల్పించారు.

# తెలుగుదేశం బీసిల పార్టీ. రేషన్ మాఫియాను అరికడుతా.

రేషన్ డీలర్ గా మీ గ్రామంలో మీకున్న అనుభవంతో సివిల్ సప్లై విభాగంలో ప్రస్తుతం ఉన్న డైరెక్టర్ హోదాతో రేషన్ దుకాణాలలో జరిగే అక్రమాలను మీరు ఎలా అరికట్టగలుగుతారు.

లక్షల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించే చౌక దుకాణాలలో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా రేషన్ డీలర్‌గా చేసిన నాకు ఎటువంటి చర్యలు తీపుకోవాలన్నది బాగా తెలుసు. గతంలో కన్న చక్కెరను నాణ్యతతో అవినీతికి ఆస్కారం లేకుండా ప్యాకింగ్‌లో ఎక్కువగా అందిస్తున్నాము. ఇంకా కొన్ని మార్పులను తీసుకోవడానికి ప్రణాళికలు మా మంత్రి నాదెండ్ల మనోహార్ సిద్ధం చేస్తున్నారు.

విద్యార్థి నేతగా మీకున్న అనుభవంతో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో, పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు అందించే భోజనాలలో అవకతవకలు జరగకుండా మీ ప్రణాళికలు ఏమిటి . . .

వైసీపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను జగన్ అవినీతితో నిర్వీర్యం చేసింది. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో, పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు అందించే భోజనాలలో నాణ్యతలో ఎటువంటి అవకతవకలు జరుగకుండా విరివిగా తనిఖీలు నిర్వహిస్తాం. అవినీతికి పాల్పడితే గట్టి చర్యలు తీసుకుంటాం.

సివిల్ సప్లై విభాగం ఆధ్వర్యంలోని గ్యాస్, పెట్రోల్ బంకులలో తనిఖీలు జరగడం అనేది మరిచినారు దీనిని మీరు ఎలా మారుస్తారు . . .

దీపం పథకంతో మా కూటమి ప్రభుత్వం లక్షలాది నిరుపేద కుటుంబాలలో ఉచితంగా గ్యాస్ సిలిండర్‌లను అందించి వెలుగులను తీసుకొని వచ్చింది. సివిల్ సప్లై ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్ బంకులలో ఇకపై తరుచుగా తనిఖీలు చేయడం ద్వారా ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటాము.

రేషన్ బియ్యం తరలించే బియ్యం మాఫియాలో రాష్ట్రంలోనే ఉమ్మడి కర్నూల్,క నంద్యాల జిల్లాలు అగ్రస్థానంలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి ఈ మాఫియాను మీరు ఎలా అడ్డుకుంటారు . . .

ప్రస్తుతం మా పార్టీలోనే కొందరు స్వార్థపరులు వారి స్వలాభం కోసం గతంలో వైసీపి నాయకులు నడిపిన రేషన్ మాఫియాకు సహకరిస్తున్నారని పార్టీకి కొంత సమాచారం కూడా వచ్చింది. రేషన్ మాఫియాపై మా మంత్రి నాదెండ్ల మనోహార్ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తూ ఉక్కుపాదం మోపారు. ఖచ్చితంగా మా ప్రభుత్వం రేషన్ మాఫియా విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకొని అంతం చేస్తుంది.

రాయలసీమలో అత్యధిక జనాభాగా ఉన్న బీసీలలో ఇప్పటివరకు రాజకీయంగా బలమైన బీసీ నేత ఒక్కరు కూడా లేకపోవడానికి కారణాలు ఏమిటి . . .

తెలుగుదేశం పార్టీ అంటేనే బీసిల పార్టీగా గుర్తింపు ఉంది. కర్నూల్ లో కెయి కుటుంబం ఉపముఖ్యమంత్రి పదవిని నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా బీసిలకు వన్నె తెచ్చారు.

ఈనాడులో పాత్రికేయులుగా పనిచేసిన మీకు పాత్రికేయుల కష్టనష్టాలు తెలిసి ఉంటుంది బియ్యం మాఫియా అరాచకాలను వెలుగులోకి తెస్తున్న పాత్రికేయులపై దాడులు, కొందరు పోలీసులు పెడుతున్న దొంగ కేసులపై మీరు ఏం చెప్తారు

పాత్రికేయునిగా పని చేసిన నాకు పాత్రికేయుల కష్టనష్టాలు తెలుసు. రేషన్ మాఫియాకు సహకరిస్తే పోలీసులపై చర్యలు తీసుకుంటాం. పాత్రికేయులపై ఎటువంటి దాడులు జరిగిన వారిపై దొంగ కేసులు బనాయించిన నేను అండగా ఉండి పరిష్కరిస్తాను.

రాజకీయంగా ఉన్నత పదవి పొందాలని మీకు లేదా ఎప్పుడు పై వారిని ప్రశ్నిస్తూ ఎదిరిస్తూ రెబెల్ గానే మిగిలిపోతారా . . .

పదవి కోసం నేను ఎప్పుడు పోరాటాలు చేయలేదు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎదిరించి ఉద్యమాలు చేశాను. పదవి వచ్చిందని పోరాటాలు, ఉద్యమాలు వీడను. నా సేవలు పదవి కోసం కాదు పార్టీ కోసం చేశాను. ఇప్పుడు నన్ను గుర్తించి రాష్ట్రస్థాయి పదవిని నాకు చంద్రబాబు, లోకేష్‌లు ఇచ్చి గౌరవించారు. ఇకపైమా యువ నాయకుడు లోకేష్‌ను ముఖ్యమంత్రిని చేయడమే అజెండాగా పని చేస్తాను.

# నైపుణ్యాలే ఉద్యోగాలకు కీలకం




ప్రపంచ వ్యాప్తంగా 2027 నాటికి 6.9 కోట్ల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని, అదే సమయంలో 8.3 కోట్ల ఉద్యోగాలు మాయమవుతాయని ఈ మధ్య ప్రపంచ ఆర్థిక నివేదిక అంచనా వేసింది. అంటే ప్రత్యేక నైపుణ్యాలు ఉన్నవారికే ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నమాట. డిమాండ్‌కి తగిన సంఖ్యలో నిపుణులు దొరక్క అనేక సంస్థలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు లేకపోలేదు. సాంకేతిక నైపుణ్యం, వ్యక్తిగత కౌశలం మేళవించిన వారు మాత్రమే ఉద్యోగాలు దక్కించుకోగలుగుతున్నారు. వివిధ కంపెనీలు ప్రాంగణ నియామకాల్లో నైపుణ్యానికే పెద్దపీట వేస్తున్నాయి. వీటితో పోలిస్తే విద్యార్థులు పరీక్షల్లో సాధించిన మార్కులు, చేసిన ప్రాజెక్టులు, సిఫారసులను అవి పెద్దగా పరిగణనలోకి తీసుకోవడం లేదు.దేశవ్యాప్తంగా ఏటా కొత్తగా పట్టాలు పుచ్చుకుని దాదాపు 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉపాధి వేటలో పడుతున్నారు. వీరిలో చాలా మందికి ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు ఉండడం లేదనేది నిజం. భారతీయ యువతలో దాదాపు సగం మందికి వివిధ రంగాలకు అవసరమైన కనీస నైపుణ్యాలు కూడా లేవని యునెస్కో తన నివేదికలో పేర్కొన్నది. భారతదేశ నైపుణ్యాల నివేదిక- 2022 సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఇంజనీర్లకు సంబంధించిన జాతీయ ఉపాధి అవకాశాల నివేదిక%-%2019 అయితే దేశంలో వివిధ సాంకేతిక కోర్సులు పూర్తిచేసిన వారిలో 80 శాతం మంది విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థలో ఏ ఉద్యోగమూ చేయడానికి అర్హులు కారని తేల్చేసింది. ముఖ్యంగా ప్రపంచస్థాయి ఉద్యోగాలను అందిపుచ్చుకోవడానికి అవసరమైన డిజిటల్ నైపుణ్యాలు ఇంజనీరింగ్ విద్యార్థుల్లో కొరవడుతున్నాయని అది విశ్లేషించింది. దీనిని బట్టి ప్రజలకు, ముఖ్యంగా యువతరానికి, ఉన్నతస్థాయి విద్య, నైపుణ్యాలను అందించిన దేశాలు మాత్రమే మానవ వనరులను శక్తివంతమైన మూలధనంగా మలుచుకుని ఆర్థికశక్తిగా ఎదుగుతాయని అర్థమవుతుంది.

ఇండియాలో విభిన్న రంగాల్లో పది కోట్ల ఉద్యోగాలు అందుబాటులో ఉన్నా- వాటిని చేజిక్కించుకోగలిగే నైపుణ్యం ఉన్న యువత కరువైందని అఖిల భారత సాంకేతిక విద్యామండలి గతంలోనే ఆవేదన వ్యక్తపరిచింది. జపాన్, జర్మనీ, బ్రిటన్, దక్షిణ కొరియా వాటి దేశాలు యాభై శాతానికి పైగా శ్రామిక శక్తికి వ్యవస్థాగతంగా మేలైన ఉపాధి శిక్షణ అందిస్తున్నాయి. దేశీయంగా అది ఐదు శాతానికి మించడం లేదు. అందుకే మన దగ్గర ఉన్నత విద్య అభ్యసించినవారు ఉన్నా వారూ చిన్నాచితకా పనులతో జీవితాలను భారంగా వెళ్లదీస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే%-% తుఫానులు, వరదల లాంటి ప్రకృతి విపత్తుల కంటే రాష్ట్రానికి పెనుముప్పు రాబోతున్నది నిరుద్యోగంతోనే. గత ప్రభుత్వ నిర్వాకం వలన రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది యువత ఉపాధి కోసం వివిధ రాష్ట్రాలకు తరలిపోతున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి "నైపుణ్య కళాశాలల్లో అంతర్జాతీయ శిక్షణ ఇస్తాం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కోర్సులు రూపొందిస్తాం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాం, అందుకు తగినట్లు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకుంటాం" అంటూ నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలో చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. అంతర్జాతీయ ప్రమాణాలు అంటూ తన హయాంలో మాటలు మాత్రమే చెప్పిన మాజీ సీఎం జగన్‌రెడ్డి కనీసం నైపుణ్య కళాశాలలకు భవనాలనే నిర్మించలేక నిధులు లేవంటూ చేతులెత్తేశారు. మరోపక్క అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను మూసివేసి నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని దూరం చేశారు. 2016%-%-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్లలో 2,72,198 మందికి శిక్షణ ఇస్తే, వారిలో 64,444 మంది ఉద్యోగాలు సంపాదించారు. అదే జగన్‌రెడ్డి హయాంలో నాలుగున్నరేళ్లలో 2019%-%-24 మధ్య 83,273 మంది శిక్షణ పొందితే, 21,270 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. చంద్రబాబు గారు నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిన తర్వాత 2016 నుండి 2019 వరకు ఏటా ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. నైపుణ్య గణన గురించి గొప్పలు చెప్పిన జగన్ ప్రభుత్వంలో ఒక్కసారి కూడా ఏపీకి మొదటి స్థానం లభించిన దాఖలాలు లేవు. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించినందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థకు 2018లో జాతీయ పురస్కారం కూడా లభించింది. దీన్ దయాళ్ గ్రామీణ కౌశల్ కింద నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి కల్పించడంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. 2017%-%-18లో 17,292 మంది గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వగా 10,923 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి. అదే సమయంలో జిల్లాకు ఐదు చొప్పున ఎంపిక చేసి, 65 కళాశాలల్లో బీఎస్సీ వారికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు అవసరమయ్యే శిక్షణ ఇచ్చారు. తర్వాత మరో 525 కళాశాలల్లో ఆంగ్ల భాష వ్యక్తీకరణ వంటి కోర్సులను నిర్వహించారు. వీటి మూలంగా 4,176 మందికి టీసీఎస్, ఇన్ఫోసిస్, క్యాప్ జెమినీ, విప్రో లాంటి సంస్థల్లో ఉద్యోగాలు లభించాయి. ఇది 2014%-%-19 మధ్య టీడీపీ సాధించిన ఘనత. ఆ తర్వాత వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వ నిర్వాకం వలన రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక అల్లాడిపోయారు.

జీడీపీ మెరుపులకు సమాంతరంగా జన జీవితాల్లోనూ వెలుగులు నిండాలంటే- ఉపాధి సహిత అభివృద్ధి విధానాలను ప్రభుత్వాలు అనుసరించాలి. పాఠశాల స్థాయి నుంచే విద్యలో వృత్తి శిక్షణను అంతర్భాగం చేయాలి. తయారీ, ఆరోగ్య సేవలు, పునరుత్పాదక ఇంధన వనరులు, నిర్మాణం, రవాణా, చిల్లర విపణి, బీమా, పర్యాటకం, ఫొటోగ్రఫీ, బ్యాంకింగ్ రంగాల్లో భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు అందిరానున్నాయి. వాటిని ఒడిసిపట్టుకునే విధంగా నవతరాన్ని ముందుకు నడిపించాలి. వీటిలో మన యువతను తీర్చిదిద్దుకోవాలి. ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే విద్యను దేశ యువతకు అందించాలి. భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కృత్రిమ మేధ, రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ, డేటా సైన్స్ వంటి అధునాతన కోర్సులను ప్రవేశపెట్టాలి. నైపుణ్య విద్యకు పాఠశాల స్థాయిలోనే పునాది వేయాలి. ప్రపంచీకరణ యుగంలో నైపుణ్య శిక్షణే ఆర్థికాభివృద్ధికి సోపానం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి యువత వలసలు పోకుండా స్థానికంగానే ఉండి ఆర్థికంగా నిలదొక్కుకునే ఏర్పాటు చేస్తుండడం అభినందనీయం. ఈ క్రమంలో పరిశ్రమల అవసరాలు, యువత నైపుణ్యాల నడుమ అంతరాలను గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం 'నైపుణ్య గణన'కు సిద్ధమౌవుతుండడం ఆహ్వానించదగ్గ విషయం.

## పి యం జె జె బి వై ఇన్సూరెన్స్ అమౌంట్ పంపిణి చేసిన వెలుగోడు కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ సూర్యదేవ నాయక్.



కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ సూర్యదేవ నాయక్ సార్ మాట్లాడుతూ వెలుగోడు మండలం,బోయరేవుల గ్రామానికి చెందిన జి.లక్ష్మీదేవి చనిపోవడం జరిగింది.ఆమెకు పి యం జె జె బి వై ఇన్స్యూరెన్స్ 436/- ప్రీమియం కట్టినందువలన ఆమెకు నామిని అయిన ఆమె భర్త జి.శ్రీనివాసులు అకౌంట్ కు 2 లక్షల ఇన్స్యూరెన్స్ అమౌంట్ జమ కావడం జరిగింది ఈ అమౌంట్ ను వారి కుటుంబ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని చెప్పడం జరిగింది.అర్హత గల వారు అందరూ పి యం జె జె బి వై, పి యం యస్ బి వై ఇన్స్యూరెన్స్ చేయించు కోవాలి అని తెలియజేయడం జరిగింది. నాకు ఇన్స్యూరెన్స్ అమౌంట్ తెప్పించిన బ్యాంక్ మేనేజర్ సార్ గారికి జి.శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.అలాగే ఈ భీమా అమౌంట్ రావడానికి సహకరించిన సి ఎఫ్ ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు సార్ గారికి,ప్రాజెక్టు మేనేజర్ వి.అశోక్ కుమార్ సార్ గారికి కౌన్సిలర్లు ఓ. శంకరయ్య, బి.విజయరాజు కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## బదిలీపై వెళుతున్న వీరన్నకు ఘన వీడ్కోలు.



**వెలుగోడు నవంబర్ 16 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు కెనరా బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై హెచ్ కైరావడి బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ బ్యాంక్ మేనేజర్ సూర్యదేవరనాయక్ సిబ్బంది పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సీనియర్ మేనేజర్ మాట్లాడుతూ వెలుగోడు బ్రాంచ్లో వీరన్న సేవలు బ్రాంచ్ అభివృద్ధి కోసం చేసిన సేవలు మరువరానివి అన్నారు. హెచ్ కైరావడి బ్రాంచ్ లో కూడా వినియోగదారులకు సేవలు అందించడంతోపాటు బ్యాంక్ అభివృద్ధి కోసం సేవలందించి అందరి మన్ననలు పొందాలన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేనేజర్ సుహాసిని, ఏఈఓ ప్రవల్లిక, సిబ్బంది హుస్సేన్,నాగరాజు, హుస్సేన్ అమ్మ ,విజయ్ కుమార్, ఆచారి, రమేష్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న తితిదే ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు





**నంద్యాల నవంబర్ 16 ( రిపబ్లిక్ న్యూస్):** గీత జయంతిని పురస్కరించుకుని నంద్యాల పట్టణం, పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం నందు డిసెంబర్ 9వ తేదీ సోమవారం ఉదయం 9-00 గంటల నుండి భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, శ్రీకృష్ణ మందిరం అధ్యక్షులు పార్థసారధికృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రస్వామి, తెలిపారు. 6వ అధ్యాయము ఆత్మ సంయమ యోగంపై, ( ధ్యాన యోగం) 6-7 తరగతులకు ఒక విభాగంగా, 8-9 తరగతులకు ఒక విభాగంగా, అదేవిధంగా భగవద్గీత18 అధ్యాయాలలోని 701 శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాల లోపు వారికి ఒక విభాగంగా,18 సంవత్సరాల వయసు పైబడిన వారికి వేరు వేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు, నాలుగు విభాగాలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శ్రీకృష్ణ మందిరం నందు ఆవిష్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ మందిరం కమిటీ కోశాధికారి జీనేపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శివశంకర్ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, గోపాల్ యాదవ్, రామ్మోహన్ యాదవ్, కేశాపురం సుహాసిని, రాధాలక్ష్మీ, సూర్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోగలరని తెలిపారు.

# శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి.




### రాయలసీమ సాగునీటి రంగానికి బడ్జెట్ లో 42 శాతం నిధులు కేటాయించాలి.

### శ్రీబాగ్ ఒప్పందంలోని రాయలసీమ హక్కులను పాలకులు గౌరవించాలి..

### రాయలసీమ హక్కుల దినోత్సవం సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి డిమాండ్

**నంద్యాల నవంబర్ 16 ( రిపబ్లిక్ న్యూస్):**

రాయలసీమ హక్కుల పత్రమైన శ్రీబాగ్ ఒడంబడిక జరిగి సరిగ్గా 87 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఒప్పంద పత్రంలోని కీలక అంశాలైన కృష్ణా, తుంగభద్ర నదీ జలాలలో ప్రథమ ప్రాధాన్యత, పాలనా వికేంద్రీకరణలో భాగంగా రాజధాని, హైకోర్టులాంటి హామీలను నేటికీ ఏర్పాటు చేయకపోవడం పట్ల రాయలసీమ సాగునీటి రంగంతో పాటు అన్ని రంగాలలో వెనుకబడటమే గాకుండా పాలనా వికేంద్రీకరణలో కూడా రాయలసీమ ప్రాంతం వివక్షతకు గురవుతోందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు ప్రజల పట్ల వివక్షతకు వ్యతిరేకంగానే ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనదనీ, రాయలసీమకు తెలుగు రాష్ట్రంలో పాలన, అభివృద్ధి, వికేంద్రీకరణలో ప్రాధాన్యత హామీ శ్రీబాగ్ ఒడంబడిక ద్వారా కల్పించడం వలననే తెలుగు రాష్ట్ర ఏర్పాటుకు సహకారం అందించారని ఆయన గుర్తు చేసారు.

రాయలసీమకు హక్కులను కల్పిస్తూ "శ్రీ బాగ్ ఒడంబడిక" నవంబర్ 16, 1937 న రూపొందించిన సందర్భంగా లాయర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం నంద్యాల పట్టణంలోని భగీరథ సమావేశ మందిరంలో రాయలసీమ హక్కుల దినోత్సవాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్వహించింది.

ఈ సందర్భంగా వై.యన్.రెడ్డి మాట్లాడుతూ...

భారత రాజ్యాంగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం కూడా రాయలసీమకు హక్కులను కల్పించినప్పటికీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ హక్కుల అమలు దిశగా అడుగులు వేయడంలో విఫలమయ్యాయనీ, తద్వారా రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక వెనుకకు నెట్టివేయబడిందని విమర్శించారు.

ప్రభుత్వాలు ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను చేపడుతామని అంటూనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులలో తీవ్ర వివక్షతను చూపడం వలన కృష్ణా, తుంగభద్ర నదీ జలాలలో హక్కులు ఉన్న నీటిని కూడా వినియోగించుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు.

స్వర్గ లోకంలో ఉన్న గంగను భూలోకానికి తేవడంలో భగీరథుడు విజయం సాధించారనీ, బొజ్జా దశరథరామిరెడ్డి కూడా మన నీటి హక్కుల కోసం భగీరథ ప్రయత్నం చేస్తున్నారనీ ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మనము కూడా ఒక్కో భగీరథుడిలాగా తయారై మన నీటిని మనం సాధించుకోవాలని ఈ భగీరథ సమావేశ మందిరం నుంచి రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రజలకు విజ్ఞప్తి చేస్తోందని అన్నారు.

**ఆంద్రాబ్యాంక్ విశ్రాంత ఎజియమ్ శివనాగిరెడ్డి మాట్లాడుతూ..**

రాయలసీమ సాంప్రదాయక వనరులైన చెరువుల నిర్మాణం, నిర్వహణ పట్ల పాలకుల నిర్లక్ష్యం వలన రాయలసీమ జల సంరక్షణలో విఫలమయిందనీ, రాయలసీమ సాగునీటి రంగానికి మొక్కుబడిగా అరకొర నిధులు కేటాయిస్తూ గోదావరి - పెన్నా నదుల అనుసంధానం చేపడుతామంటూ రాయలసీమను ఆశల పల్లకీలలో ఊరేగిస్తున్నారని విమర్శించారు. రాయలసీమ సాగునీటి రంగాన్ని చక్కదిద్దడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 42 శాతం భూభాగం వున్న రాయలసీమకు రాష్ట్ర సాగునీటి బడ్జెట్లో 42 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

**లాయర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ..**

రాయలసీమ సమగ్రాభివృద్ధి కొరకై రాయలసీమ సాగునీటి సాధన సమితి బొజ్జా దశరథరామిరెడ్డి నాయకత్వంలోని గత పన్నెండు సంవత్సరాలుగా అనేక



ఉద్యమాలు చేపట్టడం జరిగిందనీ, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీ బాగ్ ఒడంబడికను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**రైతు నాయకులు ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, బెక్కం రామసుబ్బారెడ్డి, %వీ.జ%. కొండారెడ్డి తదితరులు మాట్లాడుతూ..**

రాయలసీమలో ఏర్పాటు చేయాల్సిన హైకోర్టు గురించి మాట్లాడని పాలకులు పాలనా వికేంద్రీకరణలో భాగంగా రాయలసీమలో ఏర్పాటు అయిన హ్యూమన్ రైట్స్ కమీషన్, లోకాయుక్త, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్, కొప్పర్తిలో ఏర్పాటు అయిన శిక్షణ కేంద్రాన్ని అమరావతికి తరలించడానికి చట్టాలు రూపొందించే ప్రక్రియను చేపట్టడం గర్హనీయమని ఆందోళన వ్యక్తం చేసారు.

తెలుగు ప్రజల పట్ల వివక్షతకు వ్యతిరేకంగా ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుండి విడిపోయి తెలుగు రాష్ట్రం ఏర్పడిన చారిత్రక అంశాన్ని గుర్తు ఉంచుకొని అయినా, ప్రాంతాల మధ్య అసమానతలు సృష్టించే పాలకుల చర్యలకు ఇకనైనా ముగింపు పలికి, రాయలసీమ హక్కులను గౌరవించి అమలు చేయాలని రాయలసీమ హక్కుల దినోత్సవం నాడు ప్రభుత్వాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి,పాణ్యం మండలం రైతు నాయకులు మురళీ ధర్ రెడ్డి,రామ ప్రసాదరెడ్డి, రామసుబ్బారెడ్డి, వెలుగోడు రైతు సంఘం నాయకులు నస్రుల్లా ఖాన్, నంద్యాల మండల రైతు నాయకులు మాజీ సర్పంచ్ రామ గోపాల్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, మహమ్మద్ పర్వేజ్, భాస్కర్ రెడ్డి, రాజేశ్వరరెడ్డి, క్రిష్ణా రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు పులి కొండన్న, గోస్పాడు మండల రైతు నాయకులు చిన్న రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, ఈశ్వరరెడ్డి, బండిఆత్మకూరు మండల రైతు నాయకులు శివరామిరెడ్డి,సంజీవరెడ్డి, గాయకుడు గౌడ్, షణ్ముఖరావు, మహానంది మండల రైతు నాయకులు సాకేశ్వరరెడ్డి, సదాశివరెడ్డి, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు

### పిల్లలకు వ్యాసరచన వక్తృత్వ (ఉపన్యాస) పోటీలు



శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయం నంద్యాల ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా , శనివారము కె.ఎన్.యం. మున్సిపల్ హై స్కూల్ - నంద్యాల వేదికగా తెలుగు, ఇంగ్లీష్ ,ఉర్దూ మీడియంలో విద్యార్థులకు "పిల్లల పై స్మార్ట్ ఫోన్ ప్రభావం" అను అంశము పై వ్యాసరచన పోటీలు, "భూమి, మహాసముద్రాలలో ప్లాస్టిక్ కాలుష్యం- నివారణ చర్యలు" అను అంశము పై వక్తృత్వ (ఉపన్యాసం) పోటీలు నిర్వహించడమైనది.

ఈ పోటీలలో 83 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె .ఎన్.యం. మున్సిపల్ హై స్కూల్ %-% నంద్యాల ప్రధానోపాధ్యాయులు ఎస్.అసదుల్లా హుస్సేని మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థ వారు పాఠశాల విద్యార్థులకు ఇలాంటి పోటీలు నిర్వహించడం హర్షించదగిన విషయం అని, విద్యార్థుల సర్వోన్నతికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. గ్రంథాలయ సిబ్బంది ఆర్.ఇ.శ్రీధర్ మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయం నంద్యాల నందు ఈ నెల 20వ తేదీన నిర్వహించే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలలో ప్రముఖుల చేత బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రికార్డు అసిస్టెంట్ ఆర్.ఇ.శ్రీధర్, కె.ఎన్.యం. మున్సిపల్ హై స్కూల్ %-% నంద్యాల ప్రధానోపాధ్యాయులు ఎస్.అసదుల్లా హుస్సేని, ఉపాధ్యాయులు యం. హెచ్.రామ సుబ్బారెడ్డి, ఎస్. అమీరుద్దీన్, పి.ఎస్.రమిజాబి, ఎన్. అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన కనోయింగ్ కయాకింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు

**నంద్యాల నవంబర్ 16 ( రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా కనోయింగ్ %�డ% కయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అసోసియేషన్ సహకారంతో నంద్యాల చిన్న చెరువు నందు రాష్ట్ర స్థాయి కనోయింగ్ %�డ% కయాకింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల నుండి సుమారు 130 మంది క్రీడాకారులు ఈ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, రామకృష్ణ విద్యాసంస్థలు అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, ఐఎంఎ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ డా. మధుసూదన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఈ పోటీలు నంద్యాలలో జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు. ఈ క్రీడను నంద్యాలలో ఏర్పాటు చేసినందుకు అభినందిస్తూ, క్రీడా మంత్రికి తమ తరఫున వినతిపత్రం అందజేస్తామన్నారు. ఎఎస్పీ యుగంధర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను క్రీడలపై మక్కువ పెరిగేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ పోటీలు ఆదివారంతో ముగియబోతున్నాయని నంద్యాల జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ మెహమ్మద్ రఫి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అపర్ణ తెలిపారు.



## బేగరీల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ పిఎస్- నాగశేషులు కు కెవిపిఎస్ నాయకుల వినతి

**పాములపాడు నవంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడులోని, ఎంపీడీవో కార్యాలయం దగ్గర గ్రామ పంచాయతి కార్యదర్శి నాగశేషులు కి స్మశానంలో గుంతలు తీసే బేగరీల సమస్యల పరిష్కారం చేయాలని కెవిపిఎస్ జిల్లా నాయకుడు మేకల.రాజు ఆధ్వర్యంలో బేగరులు కలబండి.నాగన్న, బేకరీ నాగన్న తదితరులు అర్జీ సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకుడు ఎం.రాజు మాట్లాడుతూ మా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పాములపాడు పంచాయతి కార్యదర్శి నాగశేషులు కు వివరిస్తూ కొన్ని వందల సంవత్సరాల నుంచి మేము పనిచేస్తున్న మాకు, ఎటువంటి గుర్తింపు లేదని, మాకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు.గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశానములలో గుంతలు తీసి పూడ్చడం, వారి వారి సాంప్రదాయాన్ని బట్టి చితి దహన సంస్కారాలు కూడా చేయడం జరుగుతున్నదన్నారు. గ్రామంలో ఏదైనా పశువు చనిపోతే కూడా వాటిని తీసుకుపోయి దహన సంస్కారాలు చేయడం జరుగుతుందన్నారు. కానీ మేము చేసే పని కి ఎటువంటి



గుర్తింపు లేదు కాబట్టి, ఇప్పటికైనా ప్రభుత్వము మేము చేసే పనికి, మాకు గుర్తింపు ఇవ్వాలని డీమాడ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ మండల నాయకులు కలబండి.బేగరి.ఈశ్వరయ్య, ఇతర నాయకులు ఆవులయ్య, వెంకటేశ్వర్లు, నాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం




**నంద్యాల క్రైం, నవంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు, రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమల రావు మార్గదర్శకంతో, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, సేఫ్ ఇండియా ప్రోగ్రాం అమలులో నంద్యాల జిల్లాలోని పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల అడిషనల్ ఎస్పి యుగందరు బాబు ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యములో నంద్యాల్ టౌన్ లోని చమకాల్వ ప్రాంతంలో శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం ఆధ్వర్యంలో ఒక విస్తృతమైన రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా, “రోడ్ సేఫ్టీ ఈజ్ కమ్యూనిటీ కన్సెర్న్” అనే నినాదంతో ఈ కార్యక్రమం ముందుకు సాగింది. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం ప్రారంభంలో ట్రాఫిక్ సిఐ బి. మల్లికార్జున గుప్తా స్కూల్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్రాఫిక్ నిబంధనలు, వాటిని ఉల్లంఘించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, మొబైల్ డ్రైవింగ్, అతి వేగముగా వాహనము నడపడము, వంటి కార్యకలాపాలు ప్రమాదాలకు దారితీస్తాయని తెలియజేశారు.

పిల్లలు ఈ విషయాలను వింటే వారికి ఉపయోగము, వారు తమ తల్లిదండ్రులకు కూడా ఈ విషయాలు చేరుస్తారన్న నమ్మకంతో, వారికి ప్రతి నియమాన్ని స్పష్టంగా వివరిస్తూ, భద్రతకు సంబంధించిన అంశాలను చర్చించారు.

**ర్యాలీ నిర్వహణ:**

అవగాహన కార్యక్రమం అనంతరం 300 మంది స్కూల్ పిల్లలతో కలసి చమకాల్వ నుండి మున్సిపల్ ఆఫీసు వరకు ఒక భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా స్థానిక ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యత తెలియజేశారు. ర్యాలీ సమయంలో పిల్లలు రోడ్ సేఫ్టీ లో వివిధ నినాదాలు చేసిన తీరుతో, ప్రజలు, వాహనదారుల దృష్టి ఆకర్షించారు.

**ప్రజలకు పూలతో అవగాహన:**

ర్యాలీ చివర్లో స్కూల్ విద్యార్థులు వాహనదారులకు రోజాపూలు అందించారు. అదే సమయంలో, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి చేయడం, వేగం నియంత్రణ, సురక్షిత డ్రైవింగ్ గురించి వారికి వివరించారు. పిల్లల ద్వారా ఈ సందేశం అందించడం వల్ల, అది వేగంగా ప్రజల దృష్టికి వెళ్తుందని భావించారు. ఈ విధానం వల్ల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ద్వారా బోధన పొందుతారని అధికారులు తెలిపారు.

**ప్రత్యేక సదస్సు:**

కార్యక్రమం ముగింపు సందర్భంగా ఒక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమని, ఈ నియమాలు ప్రతి ఒక్కరికీ జీవన విధానంలో భాగమై ఉండాలని సూచించారు. పిల్లలు వ్యక్తిగతంగా సూచన చేయడం వల్ల పెద్దవారిపై ఈ సందేశం మరింత ప్రభావాన్ని చూపింది. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి, తద్వారా ప్రాణాలను కాపాడుకోవాలి అనే స్ఫూర్తిని ఈ కార్యక్రమం ద్వారా అందించగలిగారు.

**ఫలితాలు, ప్రభావం:**

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మధ్య రోడ్డు భద్రతపై స్పష్టమైన అవగాహన కలిగింది. వాహనదారులు కూడా పిల్లల సూచనల ద్వారా రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా ప్రేరణ పొందారు.



ఈ విధమైన కార్యక్రమాలు సమాజంలో చైతన్యం రేకెత్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రోడ్డు భద్రతా నియమాల అమలులో విద్యార్థుల భాగస్వామ్యం, వారి ద్వారా సమాజానికి సంకేతాలను చేరవేసే విధానం ఎంతో ప్రేరణాత్మకమైంది.

**ముగింపు:**

ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా మారతాయి. నంద్యాల పోలీసు శాఖ, స్కూల్ యాజమాన్యం, పిల్లలతో పాటు ఇలాంటి కార్యక్రమాల ద్వారా రోడ్డు భద్రతను సమాజానికి చేరువ చేస్తూ, ప్రతి ఒక్కరికీ చైతన్యం తీసుకురావడం చాలా ముఖ్యమని స్పష్టమైంది. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం, పోలీసులచే అవగాహన కల్పించడం వంటి చర్యలు సమాజంలో మార్పు తీసుకురావడానికి ఎంతో దోహదపడ్డాయి. సమగ్రంగా చూస్తే, ఈ కార్యక్రమం రోడ్డు భద్రత పట్ల ప్రజలలో చైతన్యాన్ని పెంపొందించడంలో విజయవంతమైన ఆవిష్కరణగా నిలిచింది. నంద్యాల పట్టణ ప్రజలు కూడా ఈ కార్యక్రమం రోడ్డు భద్రత పట్ల హర్షించడము అయినది.

## జిల్లాలో మట్కా నియంత్రనే లక్షంగా ముమ్మర తనిఖీలు

### ఆరు మంది అరెస్ట్, 92 మట్కా చీటీలు, రూ.2,65,317 నగదు స్వాదీనం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, నవంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు మట్కాజూదం మొదలగునవి నియంత్రించుటకు శనివారం విశ్రుత తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిదిలోని రేవనూరు, శిరివెళ్ల పోలీసు స్టేషన్ల పరిధిలలో కింద కనపరచిన ముద్దాయిలు మట్కా ఆడుటకు ప్రజలను ప్రేరేపించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయు చేయుచుండగా రాబడిన సమాచారం మేరకు సదరు పోలీసు అదికారులైన శిరివెళ్ల ఇన్స్పెక్టర్ %వా%.వంశీధర్,సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్,రేవనూరు సబ్ ఇన్స్పెక్టర్ భూపాలుడు, వారి సిబ్బంది సహాయంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మట్కాకు సంబంధించిన 92 చీటీలను, 2,65,317 రూపాయలను ముద్దాయిలైన ఈడిగ సురేష్ గౌడ్, కర్రెద్దుల హుసేన్ బాషా, అయ్యల చిన్న యాకోబు, కంచర్ల వెంకట రమణ, ఇరుగుదిండ్ల సురేశ్, గడ్డం జర్మియ, తదుపరిచర్య నిమిత్తం స్వాదీనం చేసుకోవడమైనది.

మట్కాకు సంబందించిన 92 చీటీలను, రూ.2,65,317 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైన ప్రజలకు అధిక డబ్బులు వస్తాయని ఆశ చూపించి పేద ప్రజల జీవితాలను మట్కా అనే జూదం వైపు మరల్చి వారి జీవితాలను నాశనం చేయుటకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు ఇలాంటి కార్యక్రమాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**మహానంది, నవంబరు16(,రిపబ్లిక్ న్యూస్ ):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.శనివారం మహానంది పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు,యువకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఎస్ఐ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదో ఒక లింక్ పంపించి,ఆశ చూపడంతో అమాయక యువత వారి ఉచ్చులో పడి నిలువునా దోపిడీకి గురవుతున్నారన్నారు. ఉచితాలకు మోసపోయి సైబర్ నెరగాళ్ల వలలో పడవద్దు అన్నారు.వాహనదారులు రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. అతివేగం అనర్థాలకు దారితీస్తుందన్నారు. వాహనం నడిపేటప్పుడు ఇంటి వద్ద మీకోసం మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారని విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు.ముఖ్యంగా తాగి వాహనాలు నడపరాదన్నారు.ఈ కార్యక్రమంలో మహానంది,నంద్యాల పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.




## మహానందీశ్వరుడి సన్నిధిలో



**మహానంది, నవంబర్ 16,(రిపబ్లిక్ న్యూస్)టీ** శ్రీ మహానందీశ్వర స్వామి సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ రాయలసీమ ఏపీ హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ జి. రమణారావు, కుటుంబ సభ్యులు శనివారం రాత్రి మహానందిలో పూజలు నిర్వహించారు. ఈ మేరకు వారు శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకం, అర్చన పూజలు చేపట్టారు. ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి స్వాగతం పలికి పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక యాగశాలలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేదపండితుల ఆశీర్వచనం చేయించారు.

## మహానందిలో వీకెండ్ సందడి

**మహానంది, నవంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):** వీకెండ్ కావడంతో మహానంది ఆలయం భక్తులతో సందడిగా కనిపిస్తుంది. వేలాది సంఖ్యలో భక్తులు, అయ్యప్ప దీక్ష స్వాములు ఆలయానికి తరలివచ్చారు. భక్తులు శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణాల్లో కార్తీకదీపాలు వెలిగించి దీపారాధన చేపట్టారు. ఆలయ ప్రాంగణంలోని గరుడనంది, వినాయకనంది ఆలయాలను సందర్శించారు.



## ప్రభుత్వాలు మారినా అదే పోలీసు క్రౌర్యం!



గత ప్రభుత్వ పాలకుల హయాంలో పోలీసు శాఖ ప్రజాకంటకంగా మారిపోయింది. అందుకే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పోలీసు శాఖను స్వయంగా తన ఆధీనంలో ఉంచుకున్నారని ప్రజలు భావించారు. కాని క్షేత్రస్థాయిలో ఈ పది నెలల కాలంలో పోలీసుల పనితీరు వీసమెత్తు మారలేదు. ఎవరు మారినా, ఏది మారినా పోలీసు వ్యవస్థ మాత్రం మారదని ఈ పది నెలల కాలంలో క్షేత్రస్థాయిలో వరుసగా జరుగుతున్న ఘటనలు తేటతెల్లం చేస్తున్నాయి.

ఈ ఏడాది అక్టోబర్ 13న నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రంలో ముగ్గురు యువకులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి శిరోముండనం చేయించి పంపారు. చట్టాలను బేఖాతరు చేసి, సంపన్నులను సంతుష్టపరచేందుకు అమాయకులను అవమానపరచిన లింగాల పోలీసు సబ్–ఇన్స్‌పెక్టర్‌కు అందుకు దండన ఏమిటో తెలుసా%–% కేవలం అక్కడి నుంచి హెడ్ క్వార్టర్‌కు అనుసంధానించడం! ఆయన చేసిన అనాగరిక శిరోముండన నేరానికి ఈ బదిలీ చర్య సరిపోతుందా!

అక్టోబరు 13న లింగాలకు చెందిన వినీత్ (20), అఖిల్ (18), నిఖిల్ (18) బైక్‌పై పెట్రోలు బంకుకు వెళ్ళి రూ.20 పెట్రోల్ పోయాలని బంక్ ఆపరేటర్‌ను కోరారు. ఆపరేటర్ హేళన చేస్తూ పెట్రోలు పోయనన్నాడు. ఆ తర్వాత వచ్చిన బైక్‌లో పెట్రోలు పోశాడు. ఈ నిర్లక్ష్య ధోరణి ఘర్షణకు దారితీసింది. పెట్రోల్ బంక్ ఆపరేటర్ యువకులను బూతులు తిట్టాడు. యువకులు ఆపరేటర్‌పై చేయి చేసుకున్నారు. రంగప్రవేశం చేసిన పోలీసులు యువకులను వారి ఇళ్ళ నుంచి అక్టోబర్ 13న పట్టుకుపోయారు. నిందితులకు 41ఎ ప్రకారం నోటీసులు ఇచ్చి పిలవాలనే జ్ఞానం పోలీసులకు ఉన్నా ఇలా ఎందుకు వ్యవహరించారు? ఎందుకంటే నిందితులు సామాజికంగా కింది కులాలకు చెందినవారు కాబట్టి, ఆ పెట్రోలు బంకు సంపన్న వర్గాలకు చెందినది కాబట్టి. ‘నా పెట్రోలు బంకు ఉద్యోగిపైన కింద కులాలకు చెందిన యువకులు చేయి చేసుకునే ధైర్యం చేస్తారా’ అని దీన్ని పరువుకు సంబంధించిన విషయంగా భావించిన యజమాని పోలీసులను ఉసిగొల్పాడు. అఖిల్ కుటుంబం షెడ్యూల్డు తెగల ఎరుకల జాతికి చెందినది. నిఖిల్, వినీత్ కుటుంబాలు కొన్నేళ్ళ క్రితం ఇక్కడికి వలస వచ్చి ఎరుకల కులంతో వివాహ సంబంధాలు ఏర్పర్చుకొని షెడ్యూల్డు తెగలుగా మారిపోయారు. కింది కులాలంటే పోలీసులకు లెక్కలేనితనం ఎక్కువ.

యువకులు ముగ్గురిని మూడు రోజులు స్టేషన్‌లో నిర్బంధించారు. కేవలం రాత్రిపూట మాత్రమే ఇంటికి పంపించేవారు. ఈ మూడు రోజుల నిర్బంధం వారిని మరింత అవమానానికి గురి చేసింది. అయినా సరే ముగ్గురూ వెళ్ళి పెట్రోల్ బంకు ఉద్యోగికి క్షమాపణలు చెప్పుకున్నారు. దీంతోనైనా పోలీసులు తగ్గలేదు. మూడు రోజులు నిర్బంధించి వారిచేత స్టేషన్‌లో వారు ఎన్నడూ చేయని వివిధ రకాల పనులు చేయించారు. ప్రత్యేకంగా తెప్పించిన రబ్బరు బెల్టుతో విపరీతంగా చితకబాదారు. అన్నం పెట్టక అర్ధాకలితో అలమటింపజేశారు. చివరికి మూడవ రోజు స్టేషన్‌కు మంగలిని పిలిపించి ముగ్గురికీ గుండు గీయించారు. అప్పుడు గాని పోలీసుల ఆకలి చల్లారలేదు.

నిందితులను 24 గంటలకు మించి పోలీసు స్టేషన్‌లో నిర్బంధించరాదని, దెబ్బలు కొట్టరాదని, చిత్రహింసలకు గురిచేయరాదని, థర్డ్ డిగ్రీ ప్రయోగించరాదని పౌర హక్కుల సంఘం ప్రశ్నించినప్పుడల్లా పోలీసులు చెబుతున్న సమాధానం “రెండు అంటిస్తే తప్ప నేరం ఒప్పుకోరని!” ఇది ఏ కాలం నాటి న్యాయం!

లింగాల సమాజానికి ముఖం చూపలేక, అవమానం భరించలేక అఖిల్, నిఖిల్ హైదరాబాద్‌కు పారిపోయారు. వినీత్ అవమానం తట్టుకోలేక ఈ ప్రపంచం నుంచే నిష్క్రమించాలనుకున్నాడు. ఈ నిర్ణయం తీసుకోవడానికి మూడు రోజులు మానసిక క్షోభను అనుభవించాడు. చివరికి అక్టోబర్ 18న గదిలోనే ఉరి వేసుకున్నాడు. శబ్దం విన్న తల్లిదండ్రులు తలుపులు బద్దలు కొట్టి ఉరితాడుకు వేళాడుతున్న వినీత్‌ను కిందికి దించి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ముక్కులోంచి రక్తం వచ్చింది. మెడ వెనక ఎముక విరిగింది. వినీత్ తల్లి ‘నా కొడుకు చనిపోతే లింగాల సబ్ – ఇన్స్పెక్టర్ బాధ్యత వహించాలి’ అని మీడియాతో మాట్లాడింది. మొత్తానికి నాగర్‌కర్నూలు డాక్టర్లు వినీత్‌ను బ్రతికించగలిగారు. ఈలోగా సదరు సబ్ ఇన్స్పెక్టర్‌ను వనపర్తి హెడ్‌క్వార్టర్‌కు బదలాయించారు. అయినా గానీ వినీత్ తల్లిదండ్రులను కలిసి నయానా భయానా దారిలోకి తెచ్చుకుని, ‘నా కొడుకు ఎస్ఐ వేధింపులతో ఆత్మహత్య ప్రయత్నం చేసుకోలేదు. ఆత్మహత్య ప్రయత్నానికి తామే కారణం’ అని మీడియాకు చెప్పించాడు. అదే విషయం పౌరహక్కుల సంఘానికి కూడా చెప్పారు. అయితే వినీత్ మాత్రం పోలీసులు చేసిన అవమానం వల్లనే ఆత్మహత్యా ప్రయత్నం చేశానని నిర్భయంగా వెల్లడించాడు. నేను ఈ ఊరిలో ఉండలేను, హైదరాబాద్ వెళ్ళిపోయి డిగ్రీ పూర్తి చేస్తానని ఆ మార్గం చూపించడని పౌరహక్కుల సంఘాన్ని ప్రాథేయపడ్డాడు. వినీత్‌ను బతికించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎస్ఐని కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపైన ఉంది. సామాజికంగా, ఆర్థికంగా, బలహీనులైనవారిని కాటేయడానికి కాచుకుని కూర్చున్న సర్పాల్లా ప్రవర్తిస్తున్నారు పోలీసులు. వీరి కోరలు పీకాల్సింది అయితే ప్రభుత్వాలు, కాకపోతే ప్రజలే. గుండు కొట్టించే, మూత్రాలు తాగించే సంస్కృతి నుంచి పోలీసులు భయటపడాలి.

తెలంగాణలో పోలీసు శాఖ ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్నప్పటికిని సవాళ్ళు ఎదురౌతూనే వున్నాయి. తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం కొలువైన మూడు రోజులకే నల్గొండ జిల్లా పాలెం తాండ గిరిజన తెగకు చెందిన నేనావత్ సూర్యనాయక్‌ను భూవివాదం కేసులో చింతపల్లి పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చి కొట్టి చంపారు. పౌరహక్కుల సంఘం సీసీ టీవీ ఫుటేజ్ చూపించమని నిలదీస్తే అవి పనిచేయక చాలా కాలం అయిందన్నారు.

2024 ఆగస్టు 30న రాత్రి 8:30 గంటలకు షాద్‌నగర్ పోలీసులు ఇండ్లల్లో పని చేసుకొని బ్రతికే దళిత కులానికి చెందిన సునీతను పట్టుకుపోయి రాత్రి 2 గంటల వరకు చిత్రహింసలకు గురి చేశారు. బంగారం దొంగతనం కేసు ఒప్పుకొమ్మని చితకబాదారు. రక్తస్రావం జరిగి సునీత విలవిలా కొట్టుకుంది. ఒక దళిత మహిళను ఇలా మగ పోలీసులు రాత్రిపూట హింసించి పైశాచిక ఆనందం పొందారు. 2024 అక్టోబరు 11న గద్వాల జిల్లా బిజ్వారం గ్రామానికి చెందిన పనిపిల్ల రాజేశ్వరి (16)ని మల్దకల్ పోలీసులు అరెస్టు చేసి పట్టుకపోతే అవమానాన్ని భరించలేక మరుసటి రోజు పురుగుల మందు తాగి చనిపోయింది.

పోలీసులు మైనర్ బాలబాలికల పట్ల ఎంత సున్నితంగా వ్యవహరించాలో తెలుసుకోలేకపోతున్నారు. అందరి పట్ల ఒకే దండన నీతిని అనుసరిస్తున్నారు. ఇలాంటి ఘటనలను నిలువరించాలంటే ప్రజలు చైతన్యం పెంచుకొని హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం చేయాలి. రాజ్యాంగం 21వ అధికరణ ద్వారా సంక్రమించిన గౌరవప్రదంగా జీవించే హక్కు కోసం ఉద్యమించాలి.

## ఇంటి నుంచి పారిపోయి వచ్చిన తెలంగాణ బాలుడు

### తల్లిదండ్రులకు సమాచారం అందించిన పోలీసులు

**బండి ఆత్మకూరు,నవంబర్ 16,( రిపబ్లిక్ న్యూస్):–** తెలంగాణ రాష్ట్రం మహబూబ బాద్ కు చెందిన గోపాల్ అనే బాలుడు ఇంటి నుంచి పారిపోయి వచ్చాడు.ఆ బాలుడు శనివారం సాయంత్రం మండల కేంద్రం బండి ఆత్మకూరులో అనుమానాస్పదంగా కనిపించడంతో ఫైర్ కానిస్టేబుల్ గోపాల్ సమాచారం మేరకు ఆ బాలున్ని స్టేషన్ కి పిలిపించి విచారించగా ఇంటి నుంచి పారిపోయి వచ్చినట్లు చెప్పాడని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు.తనకు చదువుకోవడం ఇష్టం లేని కారణంగా ఇంటి నుంచి పారిపోయి వచ్చినట్లు ఆ బాలుడు చెప్పారన్నారు.ఈ నెల నాలుగో తేదీన తల్లి దండ్రులు లేని సమయం చూసి ఇంటి నుంచి బయటకు వచ్చి అక్కడక్కడ తిరుగుతూ చివరకు బండి ఆత్మకూరులో రావడం జరిగిందని చెప్పారు. దీంతో ఆ బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించామని వెల్లడించారు. వారు కూడ అక్కడి నుంచి బయలు దేరినట్లు యస్ఐ తెలిపారు.వారు వచ్చిన వెంటనే ఆ బాలున్ని అప్పజెప్పడం జరుగుతుందన్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com